

27న వైద్య ఉద్యోగుల ప్రత్యేక స్పందన

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి కార్యాలయంలో ఈ నెల 27న వైద్య ఉద్యోగుల ప్రత్యేక స్పందన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు డిఎంహెచ్ఒ డాక్టర్ బి.మీనాక్షి ఒక ప్రకటనలో తెలిపారు. ఉద్యోగులు వ్యక్తిగత సమస్యలపై గాని, సామూహిక సమస్యలపై గాని ఫిర్యాదు చేయవచ్చని ఆమె సూచించారు. వైద్య, ఆరోగ్యశాఖాధికారి పరిధిలోని పిహెచ్‌సిలు, అర్బన్ హెల్త్ సెంటర్లు ఉద్యోగులు తమ సమస్యలపై వినతులను స్వీకరిస్తున్నట్టు తెలిపారు. ఈ అవకాశాన్ని ఉద్యోగులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

దాహం కేకలు తప్పేనా?

- 2519 గ్రామాలకు పాక్షికంగానే తాగునీరు
- మరమ్మతులకు గురైన పలు పథకాలు
- చేతి పంపులదీ అదే పరిస్థితి
- నీటి ఎద్దడి నివారణకు ప్రతిపాదనలు సిద్ధం చేసిన అధికారులు

జిల్లాలో ఎండ క్రమేణా పెరుగుతోంది. సాధారణ రోజుల్లోనే పలు గ్రామాల్లో తాగునీటి సమస్యలు ఉత్పన్నమవుతున్న నేపథ్యంతో వేసవి ప్రారంభం కావడంతో నీటి సమస్యలు మొదలయ్యాయి. జిల్లాలో సగానికి పైగా గ్రామాల్లో పాక్షికంగానే తాగు నీరందులోంది. సమగ్ర, రక్షిత, సింగిల్ విలేజ్ స్కీంలు చాలా చోట్ల మరమ్మతులకు గురయ్యాయి. తాగునీటి ఎద్దడి తీవ్రంగా ఉన్న ప్రాంతాలను గుర్తించి ఏటా ట్యాంకర్ల ద్వారా నీటిని అందించేవారు. జలజీవన్ మిషన్ ద్వారా తాగునీటి కనెక్షన్లు ఇస్తున్నామనే పేరుతో ప్రభుత్వం రెండేళ్లుగా సరఫరా నిలిపేసింది. వేసవి సీజన్ ప్రారంభానికి ముందే ఏయే గ్రామాల్లో నీటిఎద్దడి తలెత్తుందో గుర్తించి అందుకనుగుణంగా గతంలో యాక్షన్ ప్లాన్ అమలు చేసే పరిస్థితి ఉండగా, ప్రస్తుతం గ్రామీణ నీటి సరఫరా సబ్ డివిజన్ల నుంచి జిల్లాకు ప్రతిపాదనలు చేరాయి. దీంతో ఈ ఏడాది పల్లె వాసులకు నీటి కష్టాలు తప్పేలా లేవన్న పరిస్థితులు కనిపిస్తున్నాయి.

ప్రజాశక్తి- శ్రీకాకుళం ప్రతినిధి

గ్రామీణ నీటి సరఫరా, పారిశుధ్యం అధికారుల లెక్కల ప్రకారం జిల్లాలో మొత్తం 4037 గ్రామాలు ఉండగా, కేవలం 1518 గ్రామాలకే తాగునీరందుతోంది. 2519 గ్రామాలకు పాక్షికంగానే తాగునీటి సరఫరా జరుగుతోంది. జిల్లాలో 38 సమగ్ర రక్షిత మంచినీటి పథకాలు ఉండగా, ఏ ఒక్క పథకమూ సక్రమంగా పని చేయడం లేదు. జిల్లాలోని 918 రక్షిత మంచినీటి పథకాల పరిస్థితి అలానే ఉంది. జిల్లాలో 15,848 చేతి పంపులు ఉన్నా, ఎప్పటికప్పుడు మొరాయిస్తున్నాయి. గ్రామీణ ప్రాంతంలో రోజుకి 70 లీటర్ల నీటిని అందించాల్సి ఉండగా, 55 లీటర్ల నీటిని మాత్రమే అందించగలుగుతున్నారు. ఆ మేరకు తాగునీటిని అందిస్తున్న గ్రామాలు 1521 మాత్రమే ఉన్నాయి. పాక్షికంగా తాగునీరందుతున్న గ్రామాలు 2497 గ్రామాలున్నాయి.

జిసిగడాం మండలం బురిడి కంచరాంలో మూలకు చేరిన తాగునీటి పథకం

మరమ్మతులకు గురైన పలు తాగునీటి పథకాలు

జిల్లాలో 192 చిన్న రక్షిత మంచినీటి పథకాలు ఉన్నాయి. వాటిలో ఏడు పని చేయడం లేదు. అదేవిధంగా 904 సింగిల్ విలేజ్ స్కీంలు ఉండగా, వాటిలో 65 పథకాలు పనిచేయడం లేదు. జిల్లాలో 30 సమగ్ర రక్షిత తాగునీటి పథకాలు (సిపిడబ్ల్యుఎస్) ఉన్నాయి. వాటిలోనూ చిన్నపాటి మరమ్మతులు ఉన్నాయి. చేతి పంపులు, డైరెక్ట్ పంపు పథకాల్లోనూ మరమ్మతులకు గురయ్యాయి. జిల్లాలో చేతి పంపులు, డైరెక్ట్ పంపింగ్ పథకాలు కలిపి మొత్తం 13,885 ఉన్నాయి. వాటిలో తాగునీటి యోగ్యంగా 12,808 చేతి పంపులు ఉండగా, 1077 పంపుల్లో నీరు తాగేందుకు పనికిరానిదిగా అధికారులు గుర్తించారు. తాగటానికి ఉపయోగేపడే వాటిలో 271 పంపులు పనిచేయడం లేదు. తాగటానికి యోగ్యం కాని వాటిలో 37 పథకాలు మూలకు చేరాయి.

మండలాల్లో పరిస్థితి ఇలా...

జిల్లాలో మొత్తం 65 సింగిల్ విలేజ్ స్కీంలు మరమ్మతులకు గురవ్వగా అందులో హిరమండలం మండలంలో అత్యధికంగా 25 పథకాలు మూలకు చేరాయి. ఎల్ఎన్‌పేటలో 20 పథకాలు జలుమూరులో 11 పథకాలు పాడయ్యాయి. చిన్న రక్షిత తాగునీటి పథకాలకు సంబంధించి మందసలో మూడు, పలాసలో రెండు పథకాలు పాడయ్యాయి. తాగునీటికి యోగ్యం ఉన్న చేతి పంపుల్లో 271 చేతి పంపులు మరమ్మతులకు గురయ్యాయి. వీటిలో హిరమండలం మండలంలో అత్యధికంగా 35 పంపులు పాడయ్యాయి. మందసలో 27, రణస్థలంలో 25, ఎచ్చెర్లలో 21 పంపులు మూలకు చేరాయి.

నిధుల కొరత తీరేనా?

తాగునీటి పథకాలకు కొంతమేర నిధుల కొరత ఉన్నట్లు కనిపిస్తోంది. మరమ్మతులకు గురైన 65 సింగిల్ విలేజ్ స్కీంల పునరుద్ధరణకు రూ.18.80 లక్షలు అవసరం కాగా, పంచాయతీల ఖాతాల్లో రూ.6.50 లక్షలు మాత్రమే అందుబాటులో ఉంది. పూర్తిస్థాయిలో మరమ్మతుల కోసం మరో 12.30 లక్షలను సమకూర్చాల్సి ఉంది. జిల్లాలో ఉన్న సమగ్ర మంచి రక్షిత తాగునీటి పథకాలకు రూ.14.50 లక్షలు అవసరం ఉంది. మొత్తం మీద అన్ని పథకాలకు రూ.26.80 లక్షలు కావాల్సి ఉంది.

ప్రతిపాదనలు రూపొందించడంలో జాప్యం

వేసవి కార్యాచరణ ప్రణాళికను రూపొందించడంలో కొంత జాప్యం జరిగినట్లు తెలుస్తోంది. జిల్లాలో సాధారణ రోజుల్లోనే ఏయే ప్రాంతాల్లో తాగునీటి ఎద్దడి ఉంటుందో ముందుగానే తెలుసుకునే అవకాశం ఉంది. దీంతో పాటు ఏటా వేసవిలో తాగు నీటి ఇబ్బందులు ఉన్న ప్రాంతాలను ముందుగానే గుర్తించి ప్రతిపాదనలు సిద్ధం చేసి ఉంటే పరిపాలన అనుమతులు, సత్వరం నిధుల విడుదలకు ఆస్కారముండేది. గ్రామీణ నీటి సరఫరా శాఖకు సబ్ డివిజన్ల వారిగా ఇప్పుడు ప్రతిపాదనలు వచ్చాయి. వాటికి కలెక్టర్ ఆమోదం తెలపడం, పరిపాలనా అనుమతులు జారీ చేయడం వంటి ప్రక్రియలు పూర్తయితే గాని పనులు మొదలు పెట్టే అవకాశం లేదు. మొత్తం మీద వేసవి నేపథ్యంలో అత్యవసరంగా చేపట్టాల్సిన పనులు కొంత ఆలస్యం అయ్యే సూచనలు కనిపిస్తున్నాయి.

బిజెపి రైతు వ్యతిరేకి

ధర్నా చేపట్టిన కార్మిక, రైతు, ప్రజా సంఘాల నాయకులు

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

కేంద్ర బిజెపి, హర్యానా రాష్ట్ర బిజెపి ప్రభుత్వ రైతాంగ వ్యతిరేకి అని,వీ విధానాలకు వ్యతిరేకంగా ఐక్య పోరాటాలను ఉధృతం చేస్తామని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి పి.తేజేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జి.సింహాచలం, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు పి.చంద్రరావు, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వెలమల రమణ హెచ్చరించారు. కేంద్ర బిజెపి ప్రభుత్వ రైతాంగ వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కార్మిక సంఘాల ఐక్యవేదిక దేశ వ్యాప్త నిరసన పిలుపులో భాగంగా సిఐటియు, రైతు, కౌలు రైతు, ఐద్వా, వ్యవసాయ కార్మిక, ప్రజా సంఘాల ఆధ్వర్యాన నగరంలోని అంబేద్కర్ కూడలి వద్ద శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు పండించిన అన్ని పంటలకూ కనీస మద్దతు ధర కోసం దేశవ్యాప్తంగా రైతాంగ పోరాటం తీవ్రమవుతుందన్నారు. ఈ తరుణంలో పంజాబ్, హర్యానా రాష్ట్రాల పోలీసులు కాల్పులు జరపడం దుర్మార్గమన్నారు. ఈ కాల్పుల్లో 21 ఏళ్ల యువ రైతు శుభకరణ్ సింగ్ మృతి చెందారని, మరో 25 మంది రైతులు గాయాల పాలయ్యారని అన్నారు. ఈ ఘటనకు ముందు 70 ఏళ్ల వయస్సు పైబడ్డ వృద్ధుడు గుండెపోటుతో మృతి చెందారన్నారు. లక్షలాది మంది రైతులు ఆరు మాసాల వరకు అన్ని విధాల పోరాటానికి సిద్ధమయ్యారన్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం మద్దతు ధర చెల్లిస్తామని, కేసులు ఎత్తేస్తామని చెప్పిన హామీలను ఉల్లంఘించిందని విమర్శించారు. బిజెపి ప్రభుత్వం నిర్బంధాలను అమలు చేసి రైతు ఉద్యమంపై అణచివేత చర్యలు దుర్మార్గమన్నారు. రైతులను శత్రువుల్లా చూస్తున్నారని, వారిని అడ్డుకునేందుకు అడుగుడుగునా సిమెంట్ బారికేడ్లు, ఇనుప ముళ్ల కంచెలు పెట్టించారన్నారు. ఈ క్రమంలో హర్యానా పోలీసులు రబ్బర్ బులెట్లు, టియర్ గ్యాస్ ఫిరంగులను ప్రయోగించడం దుర్మార్గమన్నారు. హర్యానా ప్రభుత్వ దాష్టీకానికి ఇంతకుముందు ఇద్దరు రైతులు గుండె ఆగిచని పోయారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులపై మోడీ ప్రభుత్వ దుర్మార్గానికి ఇది నిదర్శనమన్నారు. ఢిల్లీలో రైతాంగ పోరాట సందర్భంగా 2014లో స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల మేరకు రైతులు పండించిన పంటకు కనీస మద్దతు ధర చెల్లిస్తామని ప్రధాని మోడీ హామీని నిలబెట్టుకోలేదన్నారు. కేరళ తరహా రుణ విమోచన చట్టం తీసుకురావాలన్నారు. అన్ని బ్యాంకింగ్ సంస్థల నుంచి ఒకేసారి రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. విద్యుత్ సవరణ చట్టం, విద్యుత్ రంగ ప్రయివేటీకరణ నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. మూడు రైతు చట్టాల రద్దు సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో సిఐటియు, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం, ఎఐసిసిటియు, ఐద్వా, బిఎస్ఎన్ఎల్, పోస్టల్, నాగార్జున అగ్రికం, విఆర్ఎ పెన్షనర్లు, భవనం, జన విజ్ఞాన వేదిక, మెడికల్ రిప్స్, ప్రజా సంఘాల నాయకులు కె.నాగమణి, అల్లాడ లక్ష్మి, శ్రీదేవిపాణిగ్రాహి, సురేష్ ఎం.గోవర్ధనరావు, కె.చంద్రశేఖర్, టి.త్రినాథరావు, ఎల్.వరదరాజు, వై.గోపాలుడు, కె.అప్పారావు, డి.పార్వతీశం, ఎం.ఆదినారాయణమూర్తి, వెంకట్, ఎ.సత్యనారాయణ పాల్గొన్నారు.

ధర్నా చేస్తున్న రైతు, కార్మిక, ప్రజా సంఘాల నాయకులు

మందస : న్యాయ సమ్మతమైన డిమాండ్ల కోసం ఉద్యమిస్తున్న రైతులపై కేంద్ర ప్రభుత్వ నిరంకుశ ధోరణులకు వ్యతిరేకంగా హర్యానా పోలీసు కాల్పుల్లో అమరుడైన శుభకరంసింగ్ కుటుంబానికి రూ.కోటి నష్టపరిహారం చెల్లించాలని, ఈ ఘటనపై సుప్రీంకోర్టు న్యాయమూర్తితో విచారణ చేపట్టాలని ఎపి రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.మోహనరావు, సిఐటియు జిల్లా కార్యదర్శి ఎన్.గణపతి డిమాండ్ చేశారు. రైతు, కార్మిక సంఘాల ఆధ్వర్యాన మందస రాధాకృష్ణాపురం రైస్ మిల్లుల కూడలి వద్ద నిరసన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి యం.ధర్మారావు, రైతు, కార్మిక సంఘాల నాయకులు టి.లక్ష్మీనారాయణ, కె.కేశవరావు, బి.దుర్యోధన, ఆర్.ఏకాశి, బి.వెంకటేశం, పి.దేవేంద్ర, ఎ.కృష్ణారావు, బి.లచ్చయ్య, బి.పోలయ్య, కె.బాలకృష్ణ, లచ్చుమయ్య, కె.కృష్ణారావు పాల్గొన్నారు.

మందస : ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

చంద్రబాబు సభను విజయవంతం చేయాలి

టిడిపి రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు

మాట్లాడుతున్న అచ్చెన్నాయుడు

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ సిఎం నారా చంద్రబాబు నాయుడు నగరంలోని ఈ నెల 26న రా కదలి రా సభ నిర్వహిస్తున్నారని, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని టిడిపి రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు కోరారు. జిల్లా టిడిపి కార్యాలయంలో టిడిపి జిల్లా అధ్యక్షులు కూన రవికుమార్ అధ్యక్షతన పార్టీ ముఖ్య నాయకులతో శుక్రవారం సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సభను విజయవంతం చేయడానికి అన్ని నియోజకవర్గాల్లో సమన్వయం చేసుకుని నాయకులు ముందుకు సాగాలన్నారు. మధ్యాహ్నం 2.30 గంటలకు శ్రీకాకుళం చేరుకుంటారని, నగరంలోని 80 అడుగుల రోడ్డులోని ఖాళీ మైదానంలో సభాస్థలిని సిద్ధం చేస్తున్నామని తెలిపారు. సాయంత్రం 5.30 గంటల వరకు సభ ఉంటుదని అన్నారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, ప్రజలు పడుతున్న ఇబ్బందులను సభలో వివరిస్తారని అన్నారు. ఈ సభాస్థలి పర్యవేక్షణ బాధ్యతలను పర్యవేక్షించడానికి జిల్లాస్థాయిలో ప్రత్యేక కమిటీలను నియమిస్తున్నట్టు తెలిపారు. నియోజకవర్గ ఇన్‌ఛార్జీల వారీగా జనసమీకరణ చేపట్టాలన్నారు. ప్రస్తుత సభలకు లక్షల్లో జనం హాజరవుతున్నారని, అందువల్ల ఎక్కడా ఎటువంటి ఇబ్బందులు లేకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని కోరారు. సమావేశంలో పరిశీలకులు బండారు సత్యనారాయణమూర్తి, గణబాబు, ఇచ్ఛాపురం ఎమ్మెల్యే బెందాళం అశోక్, మాజీ ఎమ్మెల్యేలు గుండ లక్ష్మీదేవి, కలమట వెంకటరమణ, బగ్గు రమణమూర్తి, కొండ్రు మురళీమోహన్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి గౌతు శిరీష పాల్గొన్నారు.

రేపు గ్రూప్-2 పరీక్ష

- జిల్లాలో 82 పరీక్షా కేంద్రాలు
- హాజరు కానున్న 24,500 మంది అభ్యర్థులు
- ఏర్పాట్లపై సమీక్షించిన జెసి ఎం.నవీన్

సమావేశంలో మాట్లాడుతున్న జెసి నవీన్

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

ఎపిపిఎస్ ఆధ్వర్యాన ఈ నెల 25న నిర్వహిస్తున్న గ్రూప్-2 పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్ అధికారులను ఆదేశించారు. జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో గ్రూప్-2 పరీక్షల నిర్వహణకు జరుగుతున్న ఏర్పాట్లపై అధికారులతో శుక్రవారం సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ లైజన్ ఆఫీసర్లుగా జిల్లా అధికారులను నియమించాలని ఆదేశించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవలన్నారు. అభ్యర్థులు సమయ పాలన, నిర్దేశిత సూచనలు తప్పక పాటించాలన్నారు. మెటీరియల్ తీసుకువెళ్లే వాహనాలు సిద్ధంగా ఉంచుకోవాలని ఆదేశించారు. లైజన్ అధికారులు మెటీరియల్ తీసుకువెళ్లిన సమయంలో జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. పరీక్షలకు 24,500 మంది అభ్యర్థులు హాజరుకానున్నట్లు వివరించారు. మొత్తం 82 పరీక్ష కేంద్రాలకు ఒక్కొక్క కేంద్రానికి లైజన్ ఆఫీసర్, చీఫ్ సూపరింటెండెంట్లను, రూట్ ఆఫీసర్లను నియమించామన్నారు. పరీక్ష ఉదయం 10.30 నుంచి ఒంటి గంట వరకు పరీక్షలు జరుగుతాయని అన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు. అభ్యర్థులకు ఇబ్బందులు లేకుండా దూర ప్రాంతాల నుంచి సరిపడ ఆర్‌టిసి బస్సులు నడపాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద తాగునీరు ఏర్పాటు చేయాలన్నారు. ఎవరికి అప్పగించిన విధులు వారు బాధ్యతతో పనిచేయాలన్నారు. అభ్యర్థులు గుర్తింపు కార్డులు తీసుకురావాలన్నారు. సిటింగ్ ఏర్పాట్లను ముందుగానే చూసుకోవాలన్నారు. ప్రథమ చికిత్స ఏర్పాట్లు చేయాలని వైద్యాధికారులను, విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా అదనపు ఎస్‌పి ఎన్.ప్రేమకాజల్ పరీక్షా కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాట్లపై వివరించారు. పరీక్ష సమయాల్లో జిరాక్స్ షాపులు మూసివేయాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. ఎపిపిఎస్‌సి సహాయ కార్యదర్శి వసంతకుమార్ మాట్లాడుతూ జిల్లా ట్రెజరీలో డిస్ట్రిబ్యూషన్ కేంద్రం ఏర్పాటు చేశామన్నారు. రూట్ ఆఫీసర్స్ ఉదయం 5.30 గంటలకు హాజరై మెటీరియల్ తీసుకోవాలని, పరీక్షా కేంద్రాల్లోకి సెల్ ఫోన్ అనుమతించ బడదన్నారు. పరీక్షా నిర్వహణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. సమావేశంలో ఇన్‌ఛార్జి డిఆర్ఒ అప్పారావు, డిఎస్‌పి శృతి, ఎపిపిఎస్‌సి సెక్షన్ ఆఫీసర్లు భాస్కరరావు, జిల్లా అధికారులు సమగ్ర శిక్షా ఎపిసి జయప్రకాష్, జిల్లా పరిషత్ డిప్యూటీ సిఇఒ వెంకట్‌రామన్, డిఆర్‌డిఎ పీడీ విద్యాసాగర్, డిపిఒ వెంకటేశ్వరరావు, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి బి.మీనాక్షి, సెట్విస్ సిఇఒ ప్రసాదరావు, ఎన్వైకె యూత్ కో-ఆర్డినేటర్ ఉజ్వల్, సూపరెంటెండెంట్ రామారావు, క్రాంతి, కళాశాలల ప్రిన్సిపాళ్లు, చీఫ్ సూపరింటెండెంట్లు, పాల్గొన్నారు.

సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాల ప్రవేశాలకు ఆహ్వానం

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

సాంఘిక సంక్షేమశాఖ గురుకుల విద్యాలయాల్లో 2024-25 విద్యా సంవత్సరానికి ఐదో తరగతి, ఇంటర్ మొదటి సంవత్సరంలో ప్రవేశాలకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు గురుకుల పాఠశాలల సమన్వయకర్త బాలాజీ నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇంగ్లీష్ మీడియంలో చదువుకోవాల నుకునే విద్యార్థులు డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు డాట్ ఎపిబిఆర్‌ఎజిసిఇటి డాట్ ఎపిసిఎఫ్ఎస్ఎస్ డాట్ ఇన్ వెబ్‌సైట్‌లో వివరాలు పరిశీలించాలని కోరారు. సందేహాలుంటే స్థానిక ఆదివారంపేట వద్ద ఉన్న సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల సమన్వయకర్త కార్యాలయాన్ని సంప్రదించాలన్నారు. ప్రవేశ పరీక్ష మార్చి 10న నిర్వహిస్తామన్నారు. ఐదో తరగతిలో ప్రవేశానికి ఉదయం 10 నుంచి 12 గంటల వరకు పరీక్ష నిర్వహిస్తామన్నారు. ఇంటర్ ప్రథమ సంవత్సరానికి మధ్యాహ్నం 2 నుంచి 4.30 గంటల వరకు పరీక్ష ఉంటుందన్నారు. మరిన్ని వివరాలకు 9701736862, 7569788629 నంబర్లను సంప్రదించాలని కోరారు.

మంత్రి ధర్మాన బరితెగింపు

- వాలంటీర్లకు జగన్ ఇంట్లో సొమ్ము ఇవ్వడం లేదు
- ఎన్నికల్లో వైసిపి కార్యకర్తల పని అప్పగించడం తగదు
- మాజీ మంత్రి బండారు సత్యనారాయణ ధ్వజం

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

ఎన్నికలను పర్యవేక్షించాల్సిన రెవెన్యూశాఖకు ప్రాతినిథ్యం వహిస్తున్న మంత్రి ధర్మాన ప్రసాదరావు రాజ్యాంగ విరుద్ధంగా బరితెగించి మాట్లాడుతన్నారని, వాలంటీర్లకు ఎన్నికల్లో వైసిపి ఏజెంట్లుగా, కార్యకర్తలుగా ప్రచారం చేయాలని చెప్పడం ఎన్నికల ఉల్లంఘనే అవుతుందని మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి ధ్వజమెత్తారు. నగరంలోని టిడిపి జిల్లా కార్యాలయంలో టిడిపి జిల్లా అధ్యక్షులు కూన రవికుమార్‌తో కలిసి శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. వాలంటీర్లకు ఇస్తున్న జీతాలు ధర్మాన, జగన్ ఇంట్లో సొత్తు కాదని అన్నారు. ప్రజాధనాన్ని ఐదేళ్ల పాటు జీతాలుగా చెల్లించారన్నారు. ప్రభుత్వ సొమ్మును జీతాలుగా తీసుకున్న వారిని ఎన్నికల ప్రచారం కోసం ఎలా వాడుతారని ప్రశ్నించారు. ప్రజల డబ్బును దళారులకు, బ్రోకర్లుకు, వాలంటీర్లకు ఇస్తున్నారని ఆరోపించారు. నోటిఫికేషన్ వచ్చాక వాలంటీర్లు వైసిపి ప్రచారంలో పాల్గొంటే టిడిపి, జనసేన కార్యకర్తలు చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు. వైసిపికి ఓటు వేయకపోతే పింఛను ఇవ్వరని వృద్ధులను ఇప్పటి నుంచే వాలంటీర్లు బెదిరిస్తున్నారని విమర్శించారు. సాక్ష్యాధారాలతో ఎన్నికల కమిషన్‌కు తాము ఫిర్యాదు చేశామన్నారు.

మాట్లాడుతున్న సత్యనారాయణమూర్తి

ప్రభుత్వ డబ్బుతో పార్టీ ప్రచారం చేయడంపై ధర్మాన క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

ధర్మానకు అంత సరదా ఉంటే వైసిపి నేతల జేబుల నుంచి వాలంటీర్లకు జీతాలు ఇచ్చుకోవాలన్నారు. వైసిపి దౌర్జన్యాలను ఎండగట్టడమే టిడిపి రా కదలి రా కార్యక్రమం ముఖ్య ఉద్దేశమన్నారు. వాలంటీర్లను ఎన్నికల ప్రక్రియలో దూరంగా ఉంచాలని చెప్పిందని గుర్తు చేశారు. రవికుమార్ మాట్లాడుతూ ఈ నెల 26న శ్రీకాకుళంలో రా కదలిరా సభ చంద్రబాబు ఆధ్వర్యాన నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ సభలో లక్షమంది ప్రజలు హాజరవుతున్నట్టు తెలిపారు. సమావేశంలో ఇచ్ఛాపురం ఎమ్మెల్యే బెందాళం అశోక్, మాజీ ఎమ్మెలేలు గుండ లక్ష్మీదేవి, బగ్గ రమణమూర్తి, కొండ్రు మురళీమోహన్, కలమట వెంకటరమణ పాల్గొన్నారు.

పంచాయతీరాజ్ ఇంజినీర్ల ఆందోళన

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

రాష్ట్రవ్యాప్త ఆందోళనలో భాగంగా పంచాయతీరాజ్ ఇంజినీర్లు దశల వారీ ఉద్యమం ఐదో రోజుకు చేరింది. అందులో భాగంగా నగరంలోని జెడ్‌పి ప్రాంగణంలో ఉన్న సర్కిల్ కార్యాలయం ఎదుట శుక్రవారం మధ్యాహ్న భోజన విరామ సమయంలో ఆందోళన చేపట్టారు. పిఆర్ జెఎసి సెక్రటరీ జనరల్ కె.సిహెచ్.మహంతి మాట్లాడుతూ ఉద్దేశపూర్వకంగా ఐదేళ్ల క్రితం చేపట్టిన ఎన్ఆర్‌జిఎస్, ఎస్‌డిఎఫ్ పనుల్లో నాణ్యతపై ఇప్పుడు విజిలెన్స్ అధికారులు విచారణ చేపట్టడం కక్ష సాధింపు చర్యలో భాగమేనని అన్నారు. పంచాయతీరాజ్ ఇంజినీర్లపై ఉన్నతాధికారులు అనుసరిస్తున్న వైఖరి వల్ల ఉద్యోగుల్లో ఆత్మస్థైర్యం దెబ్బతింటోందన్నారు. గతంలో ప్రభుత్వం చేపట్టిన విచారణ అనంతరం ఇంజినీర్లపై చర్యలకు ఉపక్రమించారని అన్నారు. ఆ సమయంలో చేపట్టిన ఆందోళన వల్ల స్పష్టమైన హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఈ నెల 27న 'చలో విజయవాడ' కార్యక్రమంలో భాగంగా మహాధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో జెఎసి నాయకులు ఎస్.వి.ఎ.పోలినాయుడు, బి.కృష్ణారావు, ఎస్.కోదండరావు, నగేష్‌పట్నాయక్, టి.వి.ఎం.రాజు, కన్యాకుమారి, కె.హేమలత, పిఆర్ ఎస్ఇ వి.ఎస్.ఎన్.మూర్తి, ఇఇ గిరిధర్ పాల్గొన్నారు.

ఆందోళన చేస్తున్న పిఆర్ ఇంజినీర్లు

త్వరితగతిన వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

జిల్లాలో పార్లమెంట్ సభ్యుల కోటా కింద మంజూరు చేసిన వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లను సత్వరమే రైతులకు అందజేసి సాగుకు తోడ్పాటు అందించాలని వ్యావసాయ సలహా మండలి జిల్లా సభ్యులు గొండు రఘురాం కోరారు. కలెక్టరేట్‌లో శుక్రవారం మండలి సమావేశం నిర్వహించారు. ఈ రాజ్యసభ సభ్యులు ఇస్తున్న నిధులతో మంజూరవుతున్న కనెక్షన్లను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. డిసియంఎస్ చైర్మన్ గొండు కృష్ణమూర్తి మాట్లాడుతూ అధిక దిగుబడులు ఇచ్చే మేలైన కొబ్బరి రకాలు, టిష్యూ కల్చర్, అరటి సాగుకు రాయితీ ఇవ్వాలని కోరారు. వ్యవసాయ జిల్లా అధికారి శ్రీధర్ మాట్లాడుతూ వచ్చే రబీ, ఖరీఫ్ సీజన్లకు సాగు విస్తీర్ణం పెరిగే అవకాశం ఉందన్నారు. విత్తనాలు, ఎరువుల ప్రణాళికలపై చర్చించారు. మార్క్ ఫెడ్ ద్వారా ఫెర్టిలైజర్స్ సరఫరా చేయనున్నట్టు తెలిపారు. పశుసంవర్ధకశాఖ జెడి కిషోర్‌కుమార్ మాట్లాడుతూ పశువులకు సంబంధించి హెల్త్ కార్డులు సరఫరా చేస్తామని చెప్పారు. ప్రభుత్వ పథకాలు అమలు చేయడంలో రాష్ట్రస్థాయిలో జిల్లా ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు. సమావేశంలో మత్స్యశాఖ జిల్లా అధికారి శ్రీనివాసరావు, ఉద్యాన వన అధికారి ప్రసాద్, వంశధార, మడ్డువలస ఎస్ఇలు డోల తిరుమలరావు, సుధాకర్, పౌర సరఫరాలశాఖ జిల్లా మేనేజర్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న గొండు రఘురాం

IN THE HONOURABLE COURT OF THE 1ST ADL. DISTRICT JUDGE AT SRIKAKULAM.
E.P. 12/2020 IN A.R.C. 405/2017

BETWEEN:
M/s Shriram City Union finance Ltd having its Registered office at 123, Angappa Naiken street Chennai and having its Administrative office At 3-6-478, 4th floor Anand Estates Liberty road Himayath nagar, Hyderabad, having its branch Office at Palasa Represented by its GPA Sri P.Ravindra represented by its G.Suresh ...Decree Holder

AND
Muvvala Deva & Others ...Judgement Debtor

To
R1) Muvvala Deva, S/o Ravana, Hindu, Age 45 years, R/o D.No.1-323, Mangali Veedhi, Vajrapu Kotturu mandal, Laxmidevpeta @ Nuvvala Revu, Srikakulam.
R2) Muvvala Balakrishna, S/o Ramana Hindu, aged 34 years. R/o D.No. 1-323. Mangaliveedhi, Vajrapukottu Mdl. Laxmidevpeta @ Nuvvalarevu, Srikakulam.
R3) L. Damodhar, S/o Thavudu, Hindu, aged 43 years, R/o H.NO, 16-1-128, Bathula Street, Palasa, Srikakulam

వేలం ప్రకటన

ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా, ఈ దిగువ షెడ్యూలు ఆస్తిని పై నెంబరు అమలులో అవార్డు సొమ్ము, వడ్డీ మరియు ఇతర ఖర్చులు రాబట్టే నిమిత్తం పైన ఉదహరించిన న్యాయస్థానంలో తేది 15-03-2024 ఉదయం గం॥ 10.30 ని॥ల నుండి సాయంత్రం 5 గం॥ల మధ్య కాలంలో బహిరంగంగా వేలం వేయబడును. కావున కావలసినవారు ఆ సమయంలో వేలంలో పాల్గొన వచ్చునని ఇందుమూలంగా తెలియపర్చడమైనది.

PETITION SCHEDULE FILED BY THE DECREE HOLDER MOST RESPECTFULLY SHOWETH AS FOLLOWS:

Srikakulam District, Vajrapu Kotturu Md, Kasibugga Sub Registar, Vajrapu Kotturu Panchayat, Meela Kotturu alias Vajrapu Kotturu Village covered by S.No. 484/13, out of Ac 0.90 cents, 2nd row from north, on the Southern side East to West 180 feet or 54.9 meters and North to South 48 feet or 14.64 meters totaling land of 960 Sq. yards or 806.4 Sq. meters is bounded by: **East:** Chakali Pond bund, **West:** Property Sold to M. Deva, **South:** property sold to B. Raghunadh and B. Raghu, **North:** Site left for road.

DHR value : 5,00,000/-
Amine Value : .4,00,000/-
Hearing date : 15.03.2024
Further Hearing date : 22.03.2024

MANCHU JANARDHANA RAO, Advocate
Jami Thota, Visakha 'A' Colony, Srikakulam Town & Dist.
Ph. No : 9849178948, 9704986271, 9866509590, 9849824246

33/11 కెవి సబ్‌స్టేషన్‌ను ప్రారంభిస్తున్న నాయకులు

అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లు

ప్రజాశక్తి- కవిటి

సిఎం జగన్మోహన్ రెడ్డికి అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళని జెడ్‌పి చైర్‌పర్సన్ పిరియా విజయ, ఎమ్మెల్సీ నర్తు రామారావు అన్నారు. రూ.31.80 కోట్ల కోర్‌నెట్ నిధులతో నిర్మించిన ఎస్.కె.ఇ రోడ్డు (సోంపేట - కవిటి - ఈదుపురం) నిర్మించిన రోడ్డు, రూ.3.48కోట్ల ఎపిఇపిడిసిఎల్ నిధులతో కవిటిలో నిర్మించిన 33/11 కెవి సబ్‌స్టేషన్, కవిటి కొత్తూరులో నూతనంగా నిర్మించిన ప్రయాణికుల విశ్రాంతి భవనం పార్టీ నాయకులతో కలిసి శుక్రవారం ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో అటు అభివృద్ధి, ఇటు సంక్షేమం పూర్తిస్థాయిలో అందించిన పార్టీ ఒక్క వైసిపి మాత్రమేనని అన్నారు. అలాగే కవిటి కొత్తూరులో అగ్నికుల క్షత్రియ సంఘం మండపం, కవిటి టౌన్‌లో ఆటో యూనియన్ సామాజిక భవనానికి శంఖుస్థాపన చేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్, ఎంపిపి ప్రతినిధి కడియాల ప్రకాష్, సోంపేట ఎంపిపి డా నిమ్మన దాసు, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు పూడి లక్ష్మణరావు, కంచిలి ఎంపిపి పి.దేవదాస్ రెడ్డి, కో-ఆప్షన్ మెంబర్ పాండవ చంద్రశేఖర్, కార్పొరేషన్ చైర్మన్లు, సర్పంచ్‌లు, జెడ్‌పిటిసిలు, ఎంపిటిసిలు, వార్డు మెంబర్లు, వైసిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రైస్‌మిల్లు వర్కర్స్ యూనియన్ నాయకులు

26న కలెక్టరేట్ వద్ద ధర్నా

ప్రజాశక్తి- టెక్కలి రూరల్

రైస్‌మిల్లు కార్మిక సమస్యలు పరిష్కరించాలని కోరుతూ 26న కలెక్టరేట్ వద్ద చేపట్టనున్న ధర్నాను విజయవంతం చేయాలని రైస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కన్వీనర్ హనుమంతు ఈశ్వరరావు, కో-కన్వీనర్ కె.సూరయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం టెక్కలి, సారవకోట, నందిగాం, కోటబొమ్మాళి రైస్‌మిల్లు కార్మికులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో 292 రైస్‌మిల్లులు ఉన్నాయని, వాటిలో సుమారు 5వేల మంది కార్మికులు పనిచేస్తున్నారన్నారు. రైస్‌మిల్లు కార్మికులు అతి తక్కువ వేతనాలతో దుర్భరమైన జీవితాలను అనుభవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కనీస వేతనాలు అమలు చేయాలని, ఎనిమిది గంటల పని అమలు చేయాలని, అదనపు పనికి అదనపు వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ఎల్లయ్య, నేలన్న, రాజారావు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న పీడీ చిట్టిరాజు

'ఉపాధి' పనులపై సామాజిక తనిఖీ

ప్రజాశక్తి- సంతబొమ్మాళి

మండల ఎపిఒ వాసునాయుడు అధ్యక్షతన సామాజిక తనిఖీ నివేదిక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఉపాధిహామీ పథకం పిడి జి.వి.చిట్టిరాజు పాల్గొన్నారు. 2022-23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఉపాధి హామీ పథకంలో జరిగిన 1438 పనులకు సంబంధించి రూ.18.92 కోట్లు ఖర్చులకు సామాజిక తనిఖీ బృందం తనిఖీ నిర్వహించారు. సామాజిక తనిఖీ బృందం గుర్తించిన వివిధ రకాల సమస్యలు చదివి వినిపించారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి పాల వసంతరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ కెల్లి జగన్నాయకులు, ఎఎంసి చైర్మన్ ప్రతినిధి సుగ్గు రామి రెడ్డి, వైస్ ఎంపిపి ప్రతినిధులు నక్క భీమారావు, పొందల రామకృష్ణ, సర్పంచ్‌లు దుక్క భూషణ్ రెడ్డి, జోగి రాములమ్మ, రెయ్య రామిరెడ్డి, నక్కిట్ల అప్పన్న, జీరు బాబురావు పాల్గొన్నారు.

విద్యార్థులకు పంపిణీ చేస్తున్న సైకిళ్లు

విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ

పొందూరు: మండలం తాడివలస జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 22 మంది పేద విద్యార్థులకు వసుదైక కుటుంబం ఫౌండేషన్ ఆర్థిక సహకారంతో సైకిళ్లను పంపిణీ చేశారు. పాఠశాల విద్యార్థుల కోసం వసుదైక కుటుంబం ఫౌండేషన్ ప్రతినిది కెల్ల శ్రీనివాసరావు, అమెరికాకు చెందిన ప్రముఖ మోటివేటర్ డేవిడ్‌కోల్‌లు ఈ సైకిళ్ల కొనుగోలుకు రూ.1.30లక్షలు అందించారు. ఈ మొత్తంతో కొనుగోలు చేసిన సైకిళ్లను సర్పంచ్ తమ్మినైన మణెమ్మ, పిఎంసి చైర్మన్ తమ్మినేని ప్రసాదరావు చేతులుమీదుగా పంపిణీ చేశారు. ప్రధానోపాధ్యాయులు కంఠయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జర్నలిస్టుపై దాడి అప్రజాస్వామికం

వజ్రపుకొత్తూరు: పత్రికలు, పత్రికల్లో పనిచేసే విలేకరులపై దాడి చేయడం అప్రజాస్వామికమని సిపిఎం నాయకులు బి.ఆనందరావు, ఎన్. మోహనరావు అన్నారు. అనంతపురం రాప్తాడులో విలేకరిపై జరిగిన దాడిని, కర్నూలులో ఈనాడు కార్యాలయంపై జరిగిన దాడిని వారు తీవ్రంగా ఖండించారు. శుక్రవారం నగరంపల్లిలో విలేకరుల సమావేశం నిర్వహిచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని కాపాడడానికి, ప్రజల సమస్యలు, అవినీతి, అక్రమాలపై గొంతెత్తిన పత్రికలను గౌరవించి ప్రోత్సాహించాలన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించినపుడు వాటికి సమాధానం చెప్పాలి తప్ప భౌతిక దాడులు తగదన్నారు. ఈ దాడులకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యాక్రమంలో టి.భాస్కరరావు, బి.రామకృష్ణ పాల్గొన్నారు.

కళ్లద్దాల పంపిణీ

కొత్తూరు: మండలంలోని గురండిలో శుక్రవారం రెండో విడత ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా మెట్టూరు పిహెచ్‌సి ఆధ్వర్యంలో ఆప్తాలమిక్ అధికారి ఐ. జానకి రామయ్య రోగులకు నేత్రపరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ బోర సింహాద్రి నాయుడు రోగులకు కళ్లద్దాలు పంపిణీ చేశారు. శిబిరానికి వచ్చిన రోగులకు వైద్యులు రాంబాబు, తేజశ్రీ వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో వైద్యులు కిషోర్, వైద్య సిబ్బంది కృష్ణకుమార్, కృష్ణవేణి, లేపాక్షి, ఇందుకుమారి, రాజులమ్మ, లలిత, భవాని, సింహాచలం పాల్గొన్నారు.

కళ్లద్దాలను పంపిణీ చేస్తున్న సర్పంచ్ సింహాద్రి నాయుడు

ఎర్రన్న సేవలు చిరస్మరణీయం

కోటబొమ్మాళి : ఘాట్ వద్ద నివాళ్లర్పిస్తున్న అచ్చెన్నాయుడు కుటుంబసభ్యులు

శ్రీకాకుళం అర్బన్ : మాట్లాడుతున్న ఎంపీ రామ్మోహన్ నాయుడు

శ్రీకాకుళం రూరల్ : విగ్రహం వద్ద నివాళ్లర్పిస్తున్న శంకర్

ప్రజాశక్తి- కోటబొమ్మాళి

మాజీ కేంద్రమంత్రి, దివంగత నేత కింజరాపు ఎర్రన్నాయుడు చిరస్మరణీయుడని టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్యే కింజరాపు అచ్చెన్నాయుడు, పార్లమెంటు సభ్యులు కింజరాపు రామ్మోహన్‌నాయుడు అన్నారు. శుక్రవారం ఎర్రన్నాయుడు 67వ జయంతి కార్యక్రమాన్ని నిమ్మాడలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఎర్రన్నాయుడు కాంస్య విగ్రహానికి గజమాలలు వేశారు. అనంతరం అచ్చెన్నాయుడు, రామ్మోహన్ నాయుడు, రాజమహేంద్రవరం శాసనసభ్యులు ఆదిరెడ్డి భవాని ఘాటువద్దకు చేరుకుని కుటుంబ సభ్యులుతో నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి గౌతు శివాజీ, మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు కింజరాపు హరివరప్రసాద్, టిడిపి జిల్లా అధ్యక్షులు కూన రవికుమార్, ఇచ్ఛాపురం ఎమ్మెల్యే బెందాళం అశోక్, పాతపట్నం మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణ, నరసన్నపేట మాజీ ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి, నరసన్నపేట మాజీ ఎమ్మెల్యే బగ్గు లక్ష్మణరావు, మాజీ జిల్లా అధ్యక్షులు చౌదరి బాబ్జి, జిల్లా తెలుగుయువత అధ్యక్షులు మెండ దాసునాయుడు, జిల్లా సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు గొండు శంకర్, నిమ్మాడ సర్పంచ్ కింజరాపు సురేష్, మాజీ ఎంపిపి తర్ర రామకృష్ణ, మాజీ జెడ్‌పిటిసి ప్రతినిధి నంబాళ శ్రీనివాస్ తదితరులు ఎర్రన్నాయుడు ఘూట్ వద్ద పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. అలాగే కోటబొమ్మాళి ఎన్‌టిఆర్ పార్క్‌వద్ద, మండల పరిషత్ కార్యాలయ అవరణలో, టిడిపి పార్టీ కార్యాలయంలో ఎర్రన్నాయుడు విగ్రహాలకు మండల పార్టీ అధ్యక్షుడు బోయిన రమేష్ ఆధ్వర్యంలో పూలమాలలువేసి నివాళ్లర్పించారు. ఊడికలపాడులో మాజీ సర్పంచ్ గొండు లక్ష్మణరావు ఆధ్వర్యంలో రెడ్డికవీధిలో కల్లి లక్ష్మణరెడ్డి, నాగయ్యరెడ్డి ఆధ్వర్యంలో, హరిశ్చంద్రపురంలో మాజీ సర్పంచ్ పూజారి శైలజ, మాజీ ఎంపిటిసి హనుమంతు అప్పలరాజు, టిడిపి నాయకులు వాడవాడల ఎర్రన్నాయుడు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళ్లర్పించారు

నందిగాం: స్థానిక టిడిపి కార్యాలయ ఆవరణలో కింజరాపు ఎర్రం నాయుడు విగ్రహం వద్ద 67వ జయంతి వేడుకలను మండల నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండల అధ్యక్షులు అజయ్ కుమార్, తెలుగు యువత అధ్యక్షులు మహేష్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. అనంతరం ఆయన చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ప్రసాదరావు, మదన్, ఎస్.జానకిరావు, మోహనరావు, రామారావు రెడ్డి ఉన్నారు.

మెళియాపుట్టి: కోసమాల గ్రామంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు ఎర్రనాయుడు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లర్పించారు. కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు భాస్కర్ గౌడ్, జిల్లా మహిళా టిడిపి ఉపాధ్యక్షురాలు బూర్ల లలిత కుమారి, మండల తెలుగు యువత అధ్యక్షులు బసవ పరమేశ్వర్ రెడ్డి, శ్రీధర్, భాస్కరరావు, సిరిపురం వెంకటరావు, కదంబల రాజు, చాపర మాధవరావు, అగ్గాల శ్రీనివాసరావు, వసంత్ పాల్గొన్నారు.

కవిటి: ఎర్రన్న సేవలు మరువలేనివని మాజీ జెడ్‌పిటిసి బెందాలం రమేష్ అన్నారు. స్థానిక బస్టాండ్ కూడలిలో ఉన్న ఎర్రన్నాయుడు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. జోహార్ ఎర్రన్న జోహార్ అంటూ నినదించారు. కార్యక్రమంలో బాసుదేవ్ రౌలో, చినబాబు, తిరుమల, అబ్బాయి, వి. రంగారావు, బి. మిన్నారావు, బాలకృష్ణ పాల్గొన్నారు.

రణస్థలం: మండల కేంద్రంలో ఉన్న కింజరాపు ఎర్రంనాయుడు విగ్రహానికి టిడిపి నాయకులు, ఉత్తరాంధ్ర టిడిపి శిక్షణా శిబిరం మాజీ డైరెక్టర్ కలిశెట్టి అప్పలనాయుడు పూలమాల వేసి నివాళ్లర్పించారు.

ఇచ్ఛాపురం: మాజీ కేంద్రమంత్రి కింజరాపు ఎర్రన్నాయుడు జయంతి సందర్భంగా టిడిపి నాయకులు ఘనంగా నివాళ్లర్పించారు. పట్టణంలో బస్టాండ్ జంక్షన్, మార్కెట్ జంక్షన్ వద్ద ఉన్న ఎర్రన్నాయుడు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు కాళ్ల ధర్మారావు, నందిక జాని, ఢిల్లీరావు, కొండ శంకర్ రెడ్డి, లీలా రాణి, సహదేవ్ రెడ్డి, చిరంజీవులు రెడ్డి, కాళ్ల అర్జున్, విశ్వనాథ్ రెడ్డి, కోటి పాల్గొన్నారు.

శ్రీకాకుళం రూరల్: మండలంలోని సింగిపురంలో ఉన్న స్వర్గీయ కింజరాపు ఎర్రన్నాయుడు విగ్రహానికి యువ నాయకులు, ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు గొండు శంకర్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. కార్యక్రమంలో ఎండు చిన్నారావు, అంబటి వైకుంఠరావు, మంచిరెడ్డి అప్పలనాయుడు, కుంచాల ఆదినారాయణ పాల్గొన్నారు.

పలాస: టిడిపి కార్యాలయంలో దివంగత నేత ఎర్రన్నాయుడు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎర్రన్నాయుడు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు యార్లగడ్డ వెంకన్న చౌదరి, రాష్ట్ర టిడిపి కార్యదర్శి వజ్జ బాబూరావు, లొడగల కామేష్ విఠల్, గురిటి సూర్యనారాయణ, సవర రాంబాబు, బడ్డ నాగరాజు, గాలి కృష్ణ, అంబటి కృష్ణమూర్తి, చక్రధర్, అప్పారావు, జోగ మల్లీ, డొక్కరి శంకర్, కొరికాన శంకర్, డి.నర్సింహులు, కొండె నర్సింహులు, వెంకన్నచౌదరి పాల్గొన్నారు.

టెక్కలి: దివంగత నేత కింజరాపు ఎర్రంనాయుడు జయంతిని టిడిపి నాయకులు నిర్వహించారు. పట్టణంలో పలుచోట్ల ఉన్న ఎర్రంనాయుడు విగ్రహలకు పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు బగాది శేషగిరి, మండల మహిళా అధ్యక్షులు మెండ దమయంతి, హనుమంతు రామకృష్ణ, చాపర గణపతి, మామిడి రాము, బెహరా కాళీ, మట్ట పురుషోత్తం, మట్ట సుందరమ్మ, పోలాకి షణ్ముకరావు, ప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు.

రణస్థలం : విగ్రహం వద్ద నివాళ్లర్పిస్తున్న అప్పలనాయుడు

నందిగాం : విగ్రహం వద్ద నివాళ్లర్పిస్తున్న టిడిపి నాయకులు

మెళియాపుట్టి : విగ్రహం వద్ద నివాళ్లర్పిస్తున్న నాయకులు

ఇచ్ఛాపురం : విగ్రహానికి పూలమాలలు వేస్తున్న నాయకులు

శ్రీకాకుళం అర్బన్ : కేంద్ర మాజీ మంత్రి ఎర్రన్నాయుడి జయంతి వేడుకలను నగరంలోని నలుమూలల్లో ఉన్న ఆయన విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. పెద్దపాడు, కిమ్స్ రోడ్డు సింహద్వారం, కోడిరామ్మూర్తి స్టేడియం, 80 అడుగుల రోడ్డు, ఏడు రోడ్ల కూడళ్లలో ఈ వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో ఆయన కుమారుడు, పార్లమెంట్ సభ్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడు, మాజీ ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి, ఆయన కుమార్తె ఆదిరెడ్డి భవాని, ముద్దాడ కృష్ణమూర్తినాయుడు, మాదారపు వెంకటేష్, చౌదరి నారాయణమూర్తి, మెండ దాసునాయుడు, కలగ జగదీష్, జామి భీమ శంకరరావు, రెడ్డి శివన్నారారాయణ, చిట్టి నాగభూషణం పాల్గొన్నారు.

ఆమదాలవలస : బెల్లం, కూరగాయల స్టాల్స్‌ను పరిశీలిస్తున్న స్పీకర్

జీవ నియంత్రణ ప్రయోగశాలతో నకిలీలకు చెక్

ఆమదాలవలస: జీవ నియంత్రణ ప్రయోగశాలతో నకిలీలకు చెక్ పడుతుందని స్పీకర్ తమ్మినేని సీతారాం తెలిపారు. శుక్రవారం పట్టణంలో వ్యవసాయ మార్కెట్ కమిటీలో రూ.కోటి 37 లక్షలతో నూతనంగా నిర్మించిన జీవ నియంత్రణ ప్రయోగశాలను ప్రారంభించారు. ముందుగా కార్యాలయ ఆవరణలో మొక్కలను నాటారు. అనంతరం కెవికె ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకువెళ్లేందుకు సాయశక్తుల కృషి చేస్తున్నట్లు తెలిపారు. పేరుగాంచిన ప్రతిష్మాత్మక సంస్థను నియోజకవర్గానికి మంజూరు చేసినందుకు సిఎంకు ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో జీవ నియంత్రణ ప్రయోగశాలల్లో ఇది మూడవదని తెలిపారు. ఈ ప్రయోగశాల ద్వారా జిల్లాలో ఉన్న రైతులు నకిలీల భారి నుంచి రక్షణ పొందవచ్చునని తెలిపారు. విత్తనాలు, పురుగు మందులు వంటి నకిలీలను ఈ ప్రయోగశాల ద్వారా గుర్తించి ప్రయోజనం పొందవచ్చునని తెలిపారు. నియోజకవర్గ పరిధిలో ప్రతిష్టాత్మక వ్యవసాయ పరిశోధన విశ్వవిద్యాలయం ఏర్పాటు కావడం మన అదృష్టంగా భావించాలన్నారు. రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు ద్వారా రైతులకు విలువైన సేవలు లభిస్తున్నాయన్నారు. గ్రామాల్లో భూసార పరీక్ష కేంద్రాలను నెలకొల్పి లాభదాయకమైన పంటలు వచ్చేలా రైతులకు అండగా నిలుస్తున్నాయన్నారు. కార్యక్రమంలో యువ నాయకులు తమ్మినేని చిరంజీవి నాగు, కళింగ కార్పొరేషన్ చైర్మన్ దుంపల లక్ష్మణారావు, వ్యవసాయ శాఖ జెడి కె.శ్రీధర్, ఆమదాలవలస, పొందూరు వ్యవసాయాధికారులు మెట్ట మోహనరావు, బెండి బాబ్జి, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గడపగడపకూ సంక్షేమ పథకాలు

పొందూరు : రాష్ట్రంలో అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలను అందజేసిన ఘనత సిఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. మండలం లోలుగులో శుక్రవారం జెడ్‌పిటిసి లోలుగు కాంతారావు ఆధ్వర్యంలో గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వాల హయాంలో లోలుగు గ్రామం అభివృద్ధికి నోచుకోలేదని, వైసిపి ప్రభుత్వంలో అన్ని రహదారులతో పాటు, తాగునీటి సౌకర్యం, మౌలిక వసతులు కల్పన జరిగిందన్నారు. ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానన్నారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అందజేసిన సంక్షేమ పథకాల లబ్ధిని చదివి వినిపించారు. కార్యక్రమంలో ఎంపిపి ప్రతినిధి కిల్లి నాగేశ్వరరావు, సర్పంచ్ లోలుగు ధనలక్ష్మి, ఎంపిటిసి లక్ష్మంనాయుడు, పిఎసిఎస్ అధ్యక్షులు కొంచాడ రమణమూర్తి, వైసిపి మండల అధ్యక్షుడు పప్పల రమేష్‌కుమార్, కుమ్మరి కార్పోరేషన్ డైరెక్టర్ వీరాస్వామి పాల్గొన్నారు.

న్యాయవాదులతో మాట్లాడుతున్న జడ్జి శ్రీనివాసరావు

కేసుల రాజీకి సహకరించాలి

ప్రజాశక్తి- టెక్కలి

మార్చి 9న జరగనున్న జాతీయ లోక్ అధాలత్‌లో ఎక్కువ కేసులు రాజీకి న్యాయవాదులు సహకరించాలని సీనియర్ సివిల్ జడ్జి జె.శ్రీనివాసరావు కోరారు. కోర్టు హాల్‌లో న్యాయవాదులతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజీకి అనుకూలమైన క్రిమినల్, సివిల్ కేసుల విషయంలో ఇరుపక్షాల వారి అనుమతులు తీసుకోవాలన్నారు. లోక్ అధాలత్‌లో కేసులు రాజీకి వస్తే ఫీజు వాపసు ఇవ్వబడుతుందన్న విషయాన్ని కక్షిదారులకు అవగాహన కల్పించాలన్నారు. సమావేశంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు దివ్వల వివేకానంద, ఎపిపి వైకుంఠరావు పాణిగ్రాహి, ఎజిపి.గురువెల్లి కృష్ణారావు, న్యాయవాదులు ఖజానా వెంకటరావు, సాయిరాజ్ పాల్గొన్నారు.

ఎటిఎల్ విధానంపై అవగాహన

పోలాకి: ఈ నెల 26న విశ్వశాంతి హైస్కూల్‌లో అటల్ టింకరింగ్ ల్యాబ్ ద్వారా ఇన్నోవేషన్ సైన్స్ ఎక్స్పో కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు మెట్ట ఊర్మిళ, జనార్ధనరావు తెలిపారు. శుక్రవారం హైస్కూల్‌లో ఎంఇఒ శ్రీనివాస్ పట్నాయక్ పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఊర్మిళ మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్‌లో మంచి శాస్త్రవేత్తలగా, అధునాతనమైన వ్యాపారవేత్తలుగా స్థిరపడుటకు అటల్ టింకరింగ్ ల్యాబ్ విధానం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో ఇన్నోవేషన్‌గా ఉండే వర్కింగ్ మోడల్ ప్రోజెక్టలను, కోడింగ్ విధానం, ప్రస్తుతం సమాజానికి ఉపయోగపడేలా తయారు చేయడంపై అవగాహన కల్పించ బడుతుందన్నారు. సైన్స్ ఎక్స్పో కార్యక్రమంలో పోలాకి, నరసన్నపేట, కోటబొమ్మాళి, సంతబొమ్మాళి మండల పాఠశాలల విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో అప్సా ఉత్తరాంధ్ర అధ్యక్షుడు ఐ.గణపతిరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి వేణుగోపాలరావు, కౌన్సిల్ కో-ఆర్డినేటర్ రామ్మోహనరావు పాల్గొన్నారు.

ధనలక్ష్మి బ్యాంకు నూతన శాఖ ప్రారంభం

శ్రీకాకుళం అర్బన్ : నగరంలోని అరసవల్లి రోడ్డులో ధనలక్ష్మి బ్యాంకు నూతన శాఖను శుక్రవారం సుడా వైస్ చైర్మన్ చల్లా ఓబులేసు, మాజీ మంత్రి గుండ అప్పలసూర్యనారాయణ, మాజీ ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖాతాదారుల శ్రేయస్సు కోసం ఆలోచించి, అందరికీ ఉపయోగపడే స్కీములను నగర ప్రజలందరికీ అందించడంలో ముందుండాలన్నారు. బ్యాంకు జనరల్ మేనేజర్ ఎల్.చంద్రన్, రీజనల్ హెడ్ కె.సత్యనారాయణ, అరసవిల్లి శాఖ బ్యాంకుమేనేజర్ తాతారావు, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ ఎం.వి.పద్మావతి, వర్జిన్ రాక్స్ అధినేత రామ్ మనోహర్‌నాయుడు, ఛాంబర్ ఆఫ్ కామర్స్ నటుకుల మోహన్, హారికాప్రసాద్ పాల్గొన్నారు.

చదును ఎలా చేస్తారు?

ప్రజాశక్తి- పలాస

మండలంలోని టెక్కలిపట్నంలో సర్వే నంబర్ 67/20లో 1.82 సెంట్లు స్థలాన్ని టెక్కలిపట్నం పంచాయతీకి చెందిన కొంత మంది నాయకులు ఇష్టానుసారంగా చదును చేస్తున్నారని, తమకు చెప్పకుండా చదును ఎలా చేస్తారని నందిగాం మండలం పెద్ద బాణాపురంకు చెందిన పైల నారాయణరావు, పైల షణ్ముఖరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. టెక్కలిపట్నంలో శుక్రవారం చదును చేసిన స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1985లో అప్పటి ప్రభుత్వం, రెవెన్యూ అధికారులు 1.82 సెంట్లుకు పట్టా ఇచ్చిందని, 1985 నుంచి ఇప్పటి వరకు స్థలం తమ అధీనంలో ఉందని, ఆన్‌లైన్‌లో అడంగల్, 1బి పైల నారాయణరావు పేరుతోనే వస్తుందని చెప్పారు. స్థలానికి చుట్టూ పంట భూములు ఉండడంతో సాగునీరు కోసం గతంలో నీటిగుంట తవ్వి పంట భూములకు సాగునీరుని మళ్ళించే వాళ్ళని చెప్పారు. పంచాయతీ పెద్దలు రెవెన్యూ అధికారులపై ఒత్తిడి తేవడంతో రీసర్వేలో భాగంగా 67/20లో ఉన్న స్థలానికి డిజిటల్ సంతకం చేయకుండా అడ్డుకుంటున్నారని ఆరోపించారు. డిజిటల్ సంతకం చేయకపోతే తమ భూమి తమకు కాకుండా పోతుందా అని ప్రశ్నించారు. ఈ స్థలంపై పంచాయతీ పెద్దలు కన్ను పడిందని, కోట్లు విలువ చేసే స్థలాన్ని మా ప్రమేయం లేకుండా ఎందుకు చదును చేస్తున్నారని అడిగితే నీటి గుంటను అభివృద్ధి చేస్తామని చెబుతున్నారన్నారు. చదును చేస్తున్న ఘటనపై పలాస తహశీల్దార్, ఆర్‌డిఒ కార్యాలయంలో ఫిర్యాదులు చేయడం జరిగిందని చెప్పారు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు చొరవ చూపి తమ భూమిలో చదును చేయకుండా చూడాలని కోరారు.

చదును చేసిన స్థలాన్ని పరిశీలిస్తున్న నారాయణరావు, షణ్ముఖరావు

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

నీటి తొట్టెను పరిశీలిస్తున్న హెల్త్ సూపర్‌వైజర్, సిబ్బంది

ప్రజాశక్తి- బూర్జ

మన చుట్టు ఉన్న పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని హెల్త్ సూపర్‌వైజర్ ఎల్. సరోజిని అన్నారు. శుక్రవారం ఫ్రైడే డ్రై డే కార్యక్రమంలో భాగంగా మండలంలో పెద్దపేటలో స్థానికులకు అవగాహన కల్పించారు. పరిసర ప్రాంతాల్లో మురుగునీరు ఉండడం వలన దోమలు, ఈగలు వ్యాప్తి చెంది తద్వారా వ్యాధులు ప్రజలే అవకాశం ఉందన్నారు. ప్రతిఒక్కరు తమ పరిసరాల చుట్టు మురుగు నీరు లేకుండా చూసుకోవాలన్నారు. అలాగే చెత్త కుప్పలు తొలగించుకోవాలని సూచించారు. అంతకు ముందు గ్రామంలో నీటితొట్టెల్లో నిల్వ ఉన్న నీరును తొలగించి ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పి శ్రావ్య, ఆశావర్కర్లు గీత, ధనలక్ష్మి, భారతి పాల్గొన్నారు.

కోళ్ల ఫారం ధ్వంసం

ప్రజాశక్తి- ఆమదాలవలస

పురపాలక సంఘ పరిధిలో 23వ వార్డు లక్ష్ముడుపేట సమీపంలో ఉన్న కోళ్ల ఫారాన్ని అదే గ్రామానికి చెందిన కొంతమంది వ్యక్తులు రాజకీయ కక్షతో జెసిబితో ధ్వంసం చేశారని కోళ్లఫారం యజమాని కిల్లి వెంకట ప్రసాద్ సంఘటన స్థలం వద్ద కన్నీరు మున్నీరుగా విలపించారు. రూ.40 లక్షల పెట్టుబడి పెట్టి కోళ్ల ఫారం ద్వారా నాలుగు పేద కుటుంబాలకు జీవనోపాధి కల్పిస్తున్నానని, రాజకీయ రంగు పులిమి ఈ విధంగా కక్షగట్టి షెడ్లను కూల్చివేయడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో వైసిపికి అనుకూలంగా ఉండేవాడినని, ఇటీవలే జనసేన టిడిపి సానుభూతిపరుడుగా మారడంతో జీర్ణించుకోలేని వైసిపి నాయకులు వేకువ జామున మూడు గంటల సమయంలో జెసిబితో దౌర్జన్యంగా కాపలాగా ఉన్న కాపలాదారులను బెదిరించి విద్యుత్ నిలిపివేసి షెడ్డులను కూలదోషారని తెలిపారు. విషయం తెలుసుకున్న జనసేన నియోజకవర్గం ఇంచార్జ్ పేడాడ రామ్మోహనరావు సంఘటన స్థలానికి చేరుకొని బాధితుడికి సంఘీభావం తెలిపారు. కోళ్ల ఫారం యజమాని వెంకటప్రసాద్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ కె.వెంకటేష్ కేసు నమోదు చేశారు. సిఐ దివాకర్ యాదవ్ ఎస్ఐ, సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి చేరుకొని ధ్వంసమైన ఆస్తులను పరిశీలించి సాక్షుల నుంచి వివరాలను సేకరించారు. ఈ సందర్భంగా సిఐ విలేకరులతో మాట్లాడుతూ కోళ్ల ఫారం యజమాని వెంకటప్రసాద్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు మాజీ కౌన్సిలర్ దుంపల చిరంజీవిరావుతో పాటు మరో ఆరుగురుపై కేసు నమోదు చేసి ఆస్తుల ధ్వంసనికి ఉపయోగించిన జెసిబిని సీజ్ చేయడం జరిగిందన్నారు. అలాగే ఈ కోళ్ల ఫారం ధ్వంసం విషయంలో స్థల లీజు వివాదమే కనిపిస్తుంది తప్ప ఎటువంటి రాజకీయ కోణం లేదనిపిస్తుందన్నారు. కేసు దర్యాప్తు చేసి పూర్తిస్థాయి వివరాలు వెల్లడించడం జరుగుతుందన్నారు.

బాధితుల నుంచి వివరాలు సేకరిస్తున్న సిఐ

పోలీసులు స్వాధీనం చేసుకున్న గంజాయి

17 కేజీల గంజాయి స్వాధీనం

పలాస: పలాస రైల్వే పోలీసు స్టేషన్‌లో శుక్రవారం రాత్రి 17 కేజీల గంజాయిని పలాస జిఆర్‌పి పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. జిఆర్‌పి ఎస్ఐ షరీఫ్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఒడిషా రాష్ట్రం గుణుపూర్ ప్రాంతానికి చెందిన ఆశిష్ నాయక్ ఒడిషా రాష్ట్రం ఉదయగిరి ప్రాంతంలో సుమారు 17 కేజీల గంజాయిని కొనుగోలు చేసి పలాస నుంచి హైదరాబాద్ తరలించేందుకు పలాస రైల్వే స్టేషన్‌కు వచ్చారు. పలాస జిఆర్‌పి పోలీసులు ప్రయాణికుల లగేజ్ బ్యాగులను తనిఖీ చేయగా 17 కేజీల గంజాయి లభ్యమైంది. దీంతో ఆశిష్ నాయక్‌ను అదుపులోకి తీసుకున్నారు. దీని విలువ సుమారు రూ.80 వేలు ఉంటుందని ఎస్ఐ తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ షరీఫ్ తెలిపారు.

సంఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న డిఎస్‌పి, సిఐ, ఎస్ఐ

రైస్‌మిల్లుల్లో చోరీ

ప్రజాశక్తి- కోటబొమ్మాళి

స్థానిక సూర్యరత్న మోడరన్, సీతారామ మోడరన్ రైస్‌మిల్లుల్లో గురువారం గుర్తుతెలియని వ్యక్తులు చోరీలకు పాల్పడ్డారు. ఈ రెండు రైస్‌మిల్లుల నుంచి సుమారు రూ. 2లక్షల నగదుతో పాటు సిసి కెమెరాలకు చెందిన హార్డ్‌డిస్క్‌లు, ఇతర సామాగ్రి చోరికి పాల్పడ్డారు. సూర్యరత్న మోడరన్ రైస్ మిల్లులో వాచ్‌మెన్‌కు కత్తి చూపించి బయపెట్టి, పక్కకు నెట్టి ఆఫీస్ తాళాలు పగులగొట్టి సుమారు రూ. 1.50 లక్షలు నగదు, ఇతర సామాగ్రి తస్కరించి గోడ దూకి పరారైనట్లు వాచ్‌మెన్, రైస్‌మిల్లు యజమాని సకలభక్తుల వైకుంఠరావు పోలీసులకు తెలిపారు. సీతారామ మోడరన్ రైస్‌మిల్లులో గేటు తాళం తీయకుండా గోడలు దూకి వచ్చి ఆఫీస్ తాళాలు పగులగొట్టి రూ. 50వేలుపైగా నగదు, సిసి కెమెరాల సామాగ్రి చోరికి పాల్పడ్డారు. శుక్రవారం ఉదయం మిల్లు డ్రైవర్ గేటు తాళాలు తీసి లోపలకు వెళ్లి చూడగా ఆఫీస్ తాళాలు పగలుగొట్టి ఉండడంతో మిల్లు యజమాని బోయిన ద్వారకు తెలియజేయటంతో ఆయన పోలీసులకు ఫిర్యాదు చేయటంతో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు. వాచ్‌మెన్‌ను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. ఈ దర్యాప్తులో టెక్కలి డిఎస్‌పి డి.బాలచంద్రారెడ్డి, సిఐ సూర్యచంద్రమౌళి, ట్రైనీ డిఎస్‌పి సిహెచ్ రాజా, ఎస్ఐ షేక్‌మహ్మద్‌అలీ, సంతబొమ్మాళి ఎస్ఐ సిద్దార్థ కుమార్, సిబ్బంది ఉన్నారు.

నాటుసారా పట్టివేత

ప్రజాశక్తి- కొత్తూరు

మండలం మాతల జంక్షన్ వద్ద విశాఖపట్నం జిల్లా ఎస్.రాయవరం మండలం భీమవరం గ్రామానికి చెందిన పొన్నటి నానాజీ ఒడిశా రాష్ట్రం నుంచి ఆంధ్రాకు 5 లీటర్ల నాటు సారాను.శుక్రవారం అక్రమంగా తరలిస్తుండగా సమాచారం తెలుసుకున్న ఎస్ఐ ఎం.ఎ. అహమ్మద్ పట్టుకున్నారు. కేసునమోదు చేసి స్థానిక కోర్టులో హాజరు పర్చారు.

29లోగా రిజిస్ట్రేషన్లు

రణస్థలం: ఆంధ్రప్రదేశ్ దుకాణాలు, సంస్థల చట్టం ప్రకారం కార్మిక శాఖ పరిధిలో ఈ నెల 29లోగా రిజిస్ట్రేషన్లు చేసుకోవాలని శ్రీకాకుళం సర్కిల్-2 సహాయ కార్మికశాఖాధికారి ఆర్.వి. శ్రీనివాసరావు కోరారు. రణస్థలం వచ్చిన సందర్భంగా స్థానిక విలేకరులతో మాట్లాడుతూ శ్రీకాకుళం, ఎచ్చెర్ల, రణస్థలం, లావేరు మండలంలోని మీసేవ కేంద్రాలు, సి.ఎస్.సి. సెంటర్లు, గ్రామ వార్డు సచివాలయాల ద్వారా తప్పనిసరిగా రిజిస్ట్రేషన్, రెన్యువల్ చేయించుకోవాలన్నారు.

శివారు భూములకు సాగునీరు అందించాలి

ప్రజాశక్తి- పలాస

వంశధార ద్వారా నీరందక ప్రతి ఏడాది రైతులు ఇబ్బందులు పడుతున్నారని, ఆఫ్ షోర్ రిజర్వాయర్ పూర్తి చేసి సాగునీరు అందేలా చర్యలు చేపట్టాలని నియోజకవర్గ జనసేన నాయకులు డాక్టర్ వి.దుర్గారావు అన్నారు. మండలం బంటు కొత్తూరులో శుక్రవారం జనం జనం జనసేన ప్రభంజనం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడివి, జనసేన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఆఫ్‌షోర్ రిజర్వాయర్ పూర్తి చేసి పంట భూములకు సాగునీరు అందిస్తామని హామీఇచ్చారు. వంశధార కాలువకు ఐదేళ్లుగా ప్రభుత్వం నిధులు మంజూరు చేయకపోవడం వలనే శివారు భూములకు సాగునీరు అందడం లేదన్నారు. కార్యక్రమంలో టిడిపి, జనసేన నాయకులు పాల్గొన్నారు.

ఎంపిక పత్రాలతో విద్యార్థులు

సినర్జీస్‌లో పాలిటెక్ విద్యార్థులకు ఉద్యోగాలు

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

నగరంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో చదువుతున్న 11 మంది విద్యార్థులకు విశాఖ నగరంలోని దువ్వాడ ఎస్ఇజెడ్‌లో ఉన్న సినర్జీస్ సంస్థలో ఆఫీసు అసిసెంట్లుగా నియమితులయ్యారు. కమర్షియల్ ప్రాక్టీస్ విభాగానికి చెందిన 30 మంది విద్యార్థులు శుక్రవారం ఇంటర్వ్యూకు హాజరయ్యారు. అందులో 11 మంది ఎంపికయ్యారు. ప్రాంగణ ఎంపికల్లో సంస్థ యాజమాన్య ప్రతినిధులు పాల్గొని ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఎంపికైన వారికి నెలకు రూ.13 వేల వేతనం చెల్లిస్తారని కళాశాల ప్రిన్సిపాల్ దామోదరరావు, ప్లేస్‌మెంట్ అధికారులు యుగంధర్, కామేశ్వరిలు తెలిపారు. అనంతరం వారికి ఎంపిక పత్రాలను అందజేశారు.

శ్రీచైతన్యలో ఫ్యామిలీ ఫెస్ట్

పలాస: స్థానిక శ్రీ చైతన్య పాఠశాలలో స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాంలో భాగంగా తల్లిదండ్రులకు వందనం కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్ వై.రామకృష్ణ పాల్గొని కుటుంబం యొక్క ఆవశ్యకతను వివరించారు. కార్యక్రమంలో జాగృతి స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు, ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు రాంబుడ్డి గణపతి పాల్గొని కుటుంబ నిర్మాణంలో తల్లిదండ్రుల పాత్ర, పిల్లల పెంపకం ఎలా ఉండాలో తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఉత్తరాంధ్ర ఎజిఎం సురేష్, రీజనల్ ఇన్‌ఛార్జి రామ నాయుడు, కో-ఆర్డినేటర్ బాలరాజు, వైస్ ప్రిన్సిపాల్ రాము, పాఠశాల డీన్ కోటేశ్వరరావు, జోగారావు, ఎఒ జయబాబు పాల్గొన్నారు.

కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న చైతన్య

విద్యార్థిని కుటుంబానికి పరామర్శ

మెళియాపుట్టి: మండలం భరణికోట కాలనీలో 6వ తరగతి చదువుతున్న విద్యార్థిని నందిని(11) అనారోగ్యంతో బుధవారం మృతి చెందింది. విద్యార్థిని మృతి సంఘటనపై పాతపట్నం నియోజకవర్గం జనసేన ఇన్‌ఛార్జి గేదెల చైతన్య శుక్రవారం విద్యార్థిని కుటుంబాన్ని పరామర్శించారు. మృతికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే విద్యార్థిని మృతిపై పాఠశాల హెచ్ఎం, వైద్య సిబ్బందికి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మండల జనసేన నాయకులు దుక్క బాలరాజు పాల్గొన్నారు.

నారాయణశెట్టికి మాతృ వియోగం

రణస్థలం రూరల్: రణస్థలం, లావేరు మండలాల కళింగ కోమట్ల సంఘ అధ్యక్షులు, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ నారాయణశెట్టి శ్రీనివాసరావు మాతృమూర్తి సరోజినమ్మ గురువారం మధ్యాహ్నం విశాఖపట్నం ఆస్పత్రిలో అనారోగ్యంతో మృతి చెందారు. జె.ఆర్.పురంలో శుక్రవారం అంత్యక్రియలు చేపట్టారు. విషయం తెలుసుకున్న బిజెపి జిల్లా అధ్యక్షులు నడుకుదిటి ఈశ్వరరావు, ఎంపిపి ప్రతినిధి పిన్నింటి సాయికుమార్, కరిమజ్జి భాస్కరరావు, ఎంపిటిసి ప్రతినిధి పచ్చిగుళ్ళ సాయిరామ్, పలు గ్రామాల ఎంపిటిసిలు, సర్పంచ్‌లు పాల్గొని సంతాపం తెలిపారు.

సమాజ నిర్మాణంలో యువతదే కీలకపాత్ర

ప్రజాశక్తి- నరసన్నపేట

ఆదర్శవంతమైన గ్రామీణ సమాజ నిర్మాణంలో యువత ప్రధాన భూమిక పోషించాల్సిన అవసరం ఉందని ఆధ్యాత్మికవేత్త, విశ్రాంత తహశీల్దార్ ఉప్పు లింగరాజు అన్నారు. స్థానిక పద్మావతి డిగ్రీ కళాశాల విద్యార్థులు శుక్రవారం ఇందిరానగర్ కాలనీలో ఏర్పాటు చేసిన జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరానికి ఆయన హాజరయ్యారు. జాతీయ సేవా పథకం ఒక ముఖ్య సేవా సంస్థగా, సామాజిక మార్పునకు కృషి చేయడం గర్వించ దగ్గ అంశమన్నారు. కాలనీ సొసైటీ అధ్యక్షులు చింతు రామారావు మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచి సేవాభావం కలిగి ఉండాలన్నారు. కళాశాల డైరక్టర్ సిహెచ్ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ సమాజంలో అట్టడుగు వర్గాల అభివృద్ధికి కృషిచేసే విధంగా విద్యార్థులను ఎన్ఎస్ఎస్ ద్వారా తీర్చిదిద్దడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో అంపలాం హైస్కూల్ హెచ్ఎం ఎస్.శ్రీనివాసరావు, టంకాల గౌతం, విజ్ఞాన భారతి అధ్యాపకులు ఎస్.శ్రీనివాస్ పట్నాయక్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం సమన్వయకర్త రాములు, ఫిజిక్స్ అధ్యాపకులు కోత సింహాచలం, విద్యార్థులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న లింగరాజు

ఉత్తరాంధ్ర రాష్ట్ర సాధనే లక్ష్యం

ప్రజాశక్తి- నందిగాం

ఉత్తరాంధ్ర రాష్ట్ర సాధనే లక్ష్యంగా ఉత్తరాంధ్ర ప్రజా పార్టీ ఆవిర్భవించిందని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మెట్ట రామారావు అన్నారు. నందిగాం ఫ్లైఓవర్ వద్ద శుక్రవారం ఆయన చైతన్య రథంపై నుంచి మాట్లాడుతూ గడిచిన 76 ఏళ్లలో ఉత్తరాంధ్ర ప్రాంతంలో అభివృద్ధి లేక ప్రజలు వలసలు పడుతున్నారని, ఉత్తరాంధ్ర భూములు, వనరులు, రాజకీయ ప్రాతినిధ్యం పరాధీనమవుతున్నాయన్నారు. ఉత్తరాంధ్ర అభివృద్ధి చెందాలంటే మన ప్రాంతాన్ని మనమే పాలించుకుంటే అభివృద్ధి సాధించుకోవచ్చన్నారు. ఉత్తరాంధ్ర ప్రజా పార్టీ అధికారం చేపడితే మూత పడిన చక్కెర కర్మాగారాలన్నీ తెరిపించడం జరుగుతుందని, కొబ్బరి, జీడి, అరటి, జామ, మామిడి వంటి వాణిజ్య పంటల ఉత్పత్తుల కోసం పరిశ్రమలు స్థాపించేందుకు కృషి చేస్తామన్నారు. ఉత్తరాంధ్రలో 53 నియోజకవర్గాల్లో, ఎనిమిది ఎంపీ స్థానాల్లో పోటీ చేస్తామన్నారు. కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రామారావు

బాబ్జీ మృతి బాధాకరం

ప్రజాశక్తి- శ్రీకాకుళం రూరల్

మండలం గార గ్రామానికి చెందిన దివంగత నేత మార్పు బాబ్జీ మృతి పట్ల మంత్రి ధర్మాన ప్రసాదరావు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ప్రకటన విడుదల చేశారు.

పరామర్శ

మార్పు బాబ్జీ మరణించడంతో గారలో వారి కుటుంబ సభ్యులను మాజీ మంత్రి గుండ అప్పల సూర్యనారాయణ పరామర్శించారు. మృతి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం బాబ్జీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు ఆయనతో పాటు మండల పార్టీ ప్రధాన కార్యదర్శి జల్లు రాజీవ్, జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి ఇప్పిలి శివ ఉన్నారు.

బాబ్జీ చిత్రపటం వద్ద నివాళ్లర్పిస్తున్న అప్పల సూర్యనారాయణ

వ్యక్తిగత పనులపై దృష్టి సారించాలి

ప్రజాశక్తి- కోటబొమ్మాళి

మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధిహామీ పథకం ద్వారా నిర్వహించే పనుల్లో వ్యక్తిగత పనులపై దృష్టి సారించాలని సీనియర్ క్వాలిటీ కంట్రోల్ అధికారి వి. సతీష్ బాబు అన్నారు. శుక్రవారం మండలం కస్తూరిపాడు పంచాయతీ కొబ్బరి చెట్లుపేటలో చెరువులో నిర్వహిస్తున్న పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇప్పటివరకు కాలువలు కాకుండా రైతులకు ఉపయోగపడే ఫారం ఫండ్స్, మామిడి, కొబ్బరి, జీడి తోటల్లో ట్రెంచ్‌ల పనులు, పండ్ల తోటల పెంపకం వంటి వ్యక్తిగత పనులపై దృష్టి సారించాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో జూనియర్ క్వాలిటీ కంట్రోల్ అధికారి కెల్లి గోవిందరావు, ఎపిఒ అరుణ్ కుమార్, జెఇ జి.హరిప్రసాద్, టి.రాంబాబు, ఎన్.గోపాలకృష్ణ పాల్గొన్నారు.

చెరువు పనులు పరిశీలిస్తున్న క్వాలిటీ కంట్రోల్ అధికారి

వైద్యసేవలు అందించాలి

మాట్లాడుతున్న తులసీ వరప్రసాదరావు

ప్రజాశక్తి- కొత్తూరు

పేద ప్రజలకు మరింత మెరుగైన వైద్యసేవలు అందించాలని వైసిపి జిల్లా కోశాధికారి లోతుగెడ్డ తులసీ వరప్రసాదరావు అన్నారు. శుక్రవారం కురిగాం పిహెచ్‌సి అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు ఉచితంగా వైద్య సేవలు అందించిన ఘనత సిఎం జగన్మోహన్ రెడ్డిదేనన్నారు. ఈ సందర్భంగా తులసీ వరప్రసాదరావు, ఎంపిపి సవర సావిత్రిలను ఆస్పత్రి ప్రధాన వైద్యాధికారి ఎం. సందీప్, సిబ్బంది దుశ్శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. సమావేశంలో సర్పంచ్ అశోక్ కుమార్, సర్పంచ్ ప్రతినిధి శ్రీరామకృష్ణ, సవర రమేష్, సూపర్ వైజర్ బుచ్చిబాబు ఉన్నారు.

టిడిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి- శ్రీకాకుళం రూరల్

రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని టిడిపి ప్రభుత్వం అధికారంలోకి రావాలని ప్రజలు కోరుకుంటున్నారని యువ నాయకులు గొండు శంకర్ అన్నారు. గురువారం విశాఖ ఎ కాలనీలో ఉన్న పార్టీ కార్యాలయంలో శంకర్ ఆధ్వర్యంలో పట్టణానికి చెందిన ముచ్చువాని పేట, చౌదరి సత్య నారాయణ కాలనీ, బాయమ్మ తోట, రాయివీధి, ఆదివారంపేట ప్రాంతాలకు చెందిన సుమారు 60 మంది యువకులు టిడిపిలో చేరారు. వీరికి పార్టీ కండువాలు వేసి శంకర్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజా వ్యతిరేక విధానాలతో వైసిపిని ప్రజలు వ్యతిరేకిస్తున్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి రావడం ఖాయమన్నారు. కార్యక్రమంలో మాజీ ఎఎంసి డైరెక్టర్ బొల్ల నాగేంద్ర యాదవ్, నవీన్ కుమార్, రాయి కిరణ్, రెడ్డి శంకర్ పాల్గొన్నారు.

టిడిని కండువాలు వేస్తున్న శంకర్

సూపర్‌సిక్స్ పథకాలపై ప్రచారం

ప్రజాశక్తి- టెక్కలి

టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేసే సూపర్ సిక్స్ పథకాలపై ప్రజలకు, ఓటర్లుకు అవగాహన కల్పించే విధంగా ప్రచారం నిర్వహిస్తున్నామని టిడిపి మండల అధ్యక్షులు బగాది శేషగిరి అన్నారు. మండలంలోని లింగాలవలస, పెద్దరోకళ్లపల్లి, తలగాం, బెండకాయలపేట తదితర గ్రామాల్లో శుక్రవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి పథకాల అమలుపై వివరించారు. ఇందుకు సంబంధించిన పోస్టర్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో బగాది శేషగిరి, మెండ దమయంతి, పోలాకి షణ్ముఖరావు, హనుమంతు రామకృష్ణ, మామిడి రాము, దల్లి ప్రసాద్‌రెడ్డి, రెయ్యి ప్రీతిష్‌చంద్, పాల్గొన్నారు.

మంత్రి పరామర్శ

సోంపేట: మండలం జింకిభద్ర గ్రామానికి చెందిన అగ్నికుల క్షత్రియ సంక్షేమ సంఘం మాజీ అధ్యక్షులు తామడ వల్లయ్య మృతి చెందడంతో ఆయన కుటుంబ సభ్యులను మంత్రి సీదిరి అప్పలరాజు శుక్రవారం పరామర్శించారు. వల్లయ్య కుటుంబ సభ్యులు ప్రస్తుత సర్పంచ్ తామాడ పద్మావతి, చంద్రశేఖర్ తదితరులను మంత్రి కలిసి పరామర్శించారు. ఈయనతో పాటు ఎంపిపి నిమ్మన దాసు, నాయకులు జానకిరావు, బాబురావు, పి.అనంతరావు, లక్ష్మణరావు, శంకరరావు, జానకి ఉన్నారు.

క్రీడాకారులకు దుస్తులు పంపిణీ

ఇచ్ఛాపురం: మండలం ఈదుపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణిత ఉపాధ్యాయులు ప్రశాంత్ లిమై సౌజన్యంతో సమకూర్చిన 20 క్రీడా దుస్తులను విద్యార్థులకు పాఠశాల కమిటీ చైర్మన్ గౌరహరి బెహెర శుక్రవారం అందచేశారు. హెచ్ఎం రామారావు, ఉపాధ్యాయ సిబ్బంది భాస్కర్ పాడి, సురేష్ పాడి, సబితా కుమారి పాల్గొన్నారు.

ఘనంగా రోటరీ ఆవిర్భావ దినోత్సవం

ప్రజాశక్తి- సోంపేట

రోటరీ 119వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సోంపేట రోటరీ క్లబ్ అధ్యక్షుడు తన సొంత ఖర్చులతో కొర్లంలో శిరిడి సాయి, తారకేశ్వర దేవాలయ అభివృద్ధికి రూ.లక్ష అందజేశారు. రోటరీ క్లబ్ అధ్యక్షుడు దుద్ది శ్రీనివాసరావు ఆధ్వర్యంలో విశ్రాంత రోటరీ గవర్నర్ పిడిజి కిషోర్ కుమార్ శుక్రవారం పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో సోంపేట రోటరీ క్లబ్ ప్రతినిధులు, కోర్లం ఆలయ పూజా కమిటీ సభ్యులు బాలాజీ గోసేలా, నిర్వాహకులు పాల్గొన్నారు.

28 మంది ఎంపిక

ప్రజాశక్తి- టెక్కలి

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన జాబ్‌మేళాలో 28 మంది నిరుద్యోగులు వివిధ కంపెనీలకు ఎంపికయ్యారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ తెంబూరు గోవిందమ్మ ప్రకటనలో తెలిపారు. కళాశాల కెరీర్ గైడెన్స్ విభాగం, కృష్ణపట్నం సెక్యూరిటీ సర్వీసెస్, ఉమ్మడిగా నిర్వహించిన ఈ జాబ్‌మేళాలో సుమారు 68 మంది పాల్గొనగా 28 మంది ఎంపికయ్యారని తెలిపారు.

నేడు బస్‌షెల్టర్ ప్రారంభం

పొందూరు: మండలం మలకాంలో ఎంపీ నిధులతో నూతనంగా నిర్మించిన ప్రయాణికుల విశ్రాంతి భవనాన్ని శనివారం ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడు, టిడిపి జిల్లా అధ్యక్షులు కూన రవికుమార్ ప్రారంభించనున్నట్లు టిడిపి మండల అధ్యక్షుడు చిగిలిపల్లి రామ్మోహన్ తెలిపారు. ఉదయం 9గంటలకు నిర్వహించే కార్యక్రమానికి టిడిపి నాయకులు, కార్యకర్తలు రావాలని కోరారు.

సంక్షేమమే జగనన్న ధ్యేయం

ప్రజాశక్తి- కోటబొమ్మాళి

సిఎం జగన్మోహన్‌రెడ్డి నిరంతరం ప్రజా సంక్షేమం, ప్రజల ఆరోగ్యంపైనే దృష్టి సారిస్తున్నారని చీపుర్లపాడు సర్పంచ్ నేతింటి చిన్నమ్మడు అప్పలస్వామి అన్నారు. శుక్రవారం మండలంలో ఊడికలపాడు ప్రభుత్వ పాఠశాల అవరణలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష-2 కార్యక్రమంలో మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో నిరుపేదలకు కార్పోరేట్ స్థాయి వైద్యసేవలు అందించాలనే సంకల్పంతో ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్రమం పేదల పాలిట వరమన్నారు. ఈ శిబిరంలో 300మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైద్యులు, వైద్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

బాధ్యులపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి- టెక్కలి

మండలం తలగాం పంచాయతీ కార్యాలయంలో విద్యుత్ ఎనర్జీ ఆసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తు విద్యుత్ ప్రమాదంలో గాయపడి మరణించిన ఎండ దిలీప్‌కుమార్ మృతికి కారణాలను అన్వేషించి సంబంధిత బాధ్యులపై చర్యలు తీసుకోవాలని బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు బోకర నారాయణరావు ప్రకటనలో డిమాండ్ చేసారు. జరిగిన ఘటన ఉద్దేశ పూర్వకంగానే జరిగిందని, స్థానిక ఆస్పత్రిలో సరైన చికిత్స కూడా అందివ్వలేదన్నారు. పోలీసులు సమగ్ర విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, కుటుంబానికి నష్టపరిహారం అందించి, ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేసారు.

మల్లన్నకు తలపాగా

ప్రజాశక్తి- పొందూరు

శ్రీశైలంలో భ్రమరాంబ, మల్లిఖార్జున స్వామికి చేనేత కార్మికులు ప్రత్యేకంగా చేనేత, ఖాదీ వస్త్రాలతో తయారు చేసిన తలపాగాను శుక్రవారం పట్టణంలో చేనేత కార్మికుడు అంకం ప్రసాద్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఊరేగించారు. చేనేత కార్మికులు తయారు చేసిన ఈ తలపాగాను ప్రతీ ఏడాది శివరాత్రికి శ్రీశైలంలోని ఆలయానికి సమర్పిస్తారు. అలాగే వినాయకుని కండువాకు 4మీటర్లు, శనగల భసవన్న కండువాకు 5మీటర్లు, భ్రమరాంబ అమ్మవారి చీరకు 6 మీటర్లు వస్త్రాలను వేరువేరుగా తయారీ చేసి సమర్పిస్తుంటారు.